

నిమజ్జనానికి భారీ బందోబస్తు..

ఊరేగింపు మార్గంలో అన్ని ఏర్పాట్లు

- ఎన్టీఆర్ స్టేడియంలో రెండు నీటి కొలనుల ఏర్పాటు
- శోభాయాత్ర దారిలో బారికెడ్లతో మూసివేత
- ఉత్సవ ఊరేగింపు వాహనాలకే అనుమతి
- భక్తుల కోసం ఎన్టీఆర్ స్టేడియంలో పార్కింగ్

ముషీరాబాద్/నల్లకుంట: గణేశ్ చవితి ఉత్సవాలు ఈనెల 7వ తేదీన ప్రారంభ 17వ తేదీన జరిగే నిమజ్జనంతో ముగియనున్నాయి. నిమజ్జనోత్సవానికి జీహెచ్ఎంసీ,లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్,జలమండలి అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. గణేశ్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ చర్యలు తీసుకుంటోంది. మూడు నుంచి ఎనిమిది ఫీట్ల విగ్రహాల నిమజ్జనానికి ఎన్టీఆర్ స్టేడియంలో రెండు బెబీ పాండ్స్‌ను, మూడు ఫీట్ల వరకు విగ్రహాలను నిమజ్జనం చేయడానికి మరో రెండు నీటి కొలనులను ఏర్పాటు చేశారు. ఇక్కడ నిమజ్జనం కోసం నాలుగు క్రేన్‌లను వివిధ శాఖల నుంచి పది మంది సిబ్బందిని నియమించారు.ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోనున్నారు.

పుషింగ్ టీమ్‌లను ఏర్పాటు చేశాం



నిమజ్జన వేడుకల్లో ప్రతి మండపం ఊరేగింపు వేడుకకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం. ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల ద్వారా రూప్‌మ్యాప్‌ను పర్యవేక్షిస్తాం. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పికెట్లు ఏర్పాటు చేశాం. నిమజ్జనం త్వరగా ముందుకు సాగేలా పుషింగ్ టీమ్‌లను ఏర్పాటు చేశాం. విగ్రహాలను వాహనాలపై ఎక్కించేందుకు ప్రతి పోలీస్‌స్టేషన్‌కు రెండు క్రేన్‌లను అందుబాటులో ఉంచాం.

– రాంబాబు, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్

ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో..

ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మొత్తం 208 విగ్రహాలను ప్రతిష్ఠించారు. చివరి రోజు మంగళవారం రోజు నిమజ్జనానికి 48 విగ్రహాలు మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న సిబ్బందితో పాటు అదనంగా 200 మందితో అదనపు సిబ్బంది అందుబాటులో ఉన్నారు.

గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో..

- గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 240 విగ్రహాలను ప్రతిష్ఠించారు. చివరి రోజు 26 విగ్రహాలు నిమజ్జనానికి ఉండగా అదనంగా 160 మంది సిబ్బందిని బందోబస్తు కోసం బయట నుంచి వచ్చారు.

చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో..

- చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మొత్తం 200లకు పైగా విగ్రహాలు ప్రతిష్ఠించారు. చివరి రోజు 36 విగ్రహాలను నిమజ్జనానికి ఉన్నాయి. ఇందు కోసం మరో 160 మంది పోలీసు సిబ్బందిని ఇతర ప్రాంతాల నుంచి రప్పించారు.

దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో..

- దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో మొత్తం 150 విగ్రహాలు ప్రతిష్ఠించారు. చివరి రోజు 32 వినాయక విగ్రహాలు నిమజ్జనం చేయనున్నారు. ఇందు కోసం స్టేషన్ సిబ్బందితో పాటు మరో 100 మంది సిబ్బందిని బయట నుంచి రప్పించారు.

అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో..

- అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో మొత్తం 500 విగ్రహాలను ప్రతిష్ఠించారు. మంగళవారం 265 విగ్రహాలు నిమజ్జనానికి మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న సిబ్బందితో పాటు అదనంగా 250 మందితో అదనపు సిబ్బంది అందుబాటులో ఉన్నారు.

నల్లకుంట పోలీస్‌స్టేషన్ పరిధిలో..

- నల్లకుంట పోలీస్‌స్టేషన్ పరిధిలో 128 విగ్రహాలను ప్రతిష్ఠించారు. చివరి రోజున 35 విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. స్టేషన్‌లో ఉన్న 120 మంది సిబ్బందితో పాటు అదనంగా 55 మంది సిబ్బందిని ఇతర ప్రాంతాల నుంచి రప్పించారు.

కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో..

- కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో మొత్తం 240 విగ్రహాలను ప్రతిష్ఠించారు. చివరి రోజు మంగళవారం రోజు నిమజ్జనానికి 110 విగ్రహాలు మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న సిబ్బందితో పాటు అదనంగా 250 మందితో అదనపు సిబ్బంది అందుబాటులో ఉన్నారు.

రామంతాపూర్ నుంచి వచ్చే గణపతుల రూట్ ఇదే..

- ప్రధానంగా రామంతాపూర్, అంబర్‌పేట నుంచి సాగరతీరానికి వెళ్లే గణనాథులను నల్లకుంట తిలక్‌నగర్ చౌరస్తా నుంచి నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి చౌరస్తా మీదుగా బర్కత్‌పుర, నారాయణగూడ వైఎంసీఏ, హిమాయత్‌నగర్ ప్రధాన రహదారి నుంచి హుస్సేన్‌సాగర్‌కు చేరుకుంటాయి.

ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు...

- గణేశ్ నిమజ్జన ఊరేగింపుని పురస్కరించుకొని జోన్ పరిధిలోని ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు, పలు రహదారులను మూసివేస్తున్నామని అధికారులు తెలిపారు.
- వీఎస్‌టీ నుంచి లోయర్ ట్యాంక్‌బండ్ వరకు ఉన్న నాయిని నర్సింహారెడ్డి స్టీల్ బ్రిడ్జి, తెలుగు తల్లి ఫ్లైఓవర్‌పై రాకపోకలు ఉండవు.
- ముషీరాబాద్ చౌరస్తా నుంచి మ్యారియట్ హోటల్ వరకు సింగిల్ వే.
- ఆర్టీసీ క్రాస్ రోడ్స్ నుంచి ఇందిరాపార్కు వైపు సింగిల్ వేకు మాత్రమే అనుమతి ఉంది.
- భారీ విగ్రహాల వాహనాలను ముషీరాబాద్ చౌరస్తా, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, నారాయణగూడ మీదుగా వెళ్తాయి.
- నిమజ్జనాన్ని తిలకించేందుకు వచ్చే ప్రజలు తమ వాహనాల ఎన్టీఆర్ స్టేడియంలో పార్కింగ్ చేసుకోవాలన్నారు.
- జలమండలి అధికారులు భక్తుల కోసం ముషీరాబాద్ చౌరస్తా, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, ఆంధ్ర మహిళా సభ తదితర ప్రాంతాల్లో మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.

చిన్నపిల్లలను కనిపెట్టుకొని ఉండాలి



నిమజ్జనం కోసం వెళ్లేటప్పుడు చిన్నపిల్లలను పెద్దలు కనిపెట్టుకొని ఉండాలి. ఈత రాని వాళ్లు నీళ్లలోకి దిగరాదు. నిమజ్జనానికి చిన్నపిల్లలను ఒంటరిగా పంపించరాదు. రోడ్ల పక్కన ఉండే భవనాలపై చివర కూర్చోవడం కానీ నిలబడటం కానీ చేయొద్దు. ఆస్పత్రుల దగ్గర హోరెత్తించే డీజేలతో రోగులకు ఇబ్బంది కలిగించవద్దు.

– జగదీశ్వర్ రావు, నల్లకుంట సీఐ



4 లక్షల 20 వేల 1 రూపాయికి లడ్డూ దక్కించుకున్న అరుణ్‌కుమార్



బాకారంలో రూ.1.35 లక్షలకు లడ్డూను దక్కించుకున్న జనార్దన్ రోహన్

గణేశ్ లడ్డూ అధరహో..

వినాయక చవితి నుంచి ఎంతో భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడిని కొలుస్తారు. గణపతికి ఎంతో ప్రీతికరమైన లడ్డూకి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ పరిధిలో సోమవారం గణేశ్ లడ్డూలకు వేలంలో మంచి ధరలు పలికాయి. వినాయకుడిని నిమజ్జన ఊరేగింపునకు ముందే వేలం పాటలు నిర్వహించారు. ప్రతి కాలనీ, గల్లీ, అపార్ట్‌మెంట్‌లలో లడ్డూ వేలం పాట సందడి కనిపించింది. మంచి జరగాలని వేలంలో లడ్డూ తీసుకున్న వారు ఒకరైతే.. వ్యాపారం సాఫీగా సాగుతోందని మరోసారి లడ్డూలు తీసుకుంటూ కనిపించారు.

– చిక్కడపల్లి



లక్ష 8 వేల రూపాలయకు దక్కించుకున్న ప్రవీణ్, అభి, రామకృష్ణ



లడ్డూను దక్కించుకున్న ఆలీని సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు

చిక్కడపల్లి: గణేశ్ నవరాత్రి ఉత్సవాల నిమజ్జనోత్సవ బందోబస్తును ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని చిక్కడపల్లి జోన్ ఏసీపీ రమేష్‌కుమార్ అన్నారు. సోమవారం రాత్రి బాగ్‌లింగంపల్లి వీఎస్టీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన గణేశ్ నిమజ్జనోత్సవ బందోబస్తు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే 60శాతం మండపాలలోని వినాయకులు వినాయక సాగర్‌కు తరలివెళ్లాయని అన్నారు. 40 శాతం గణపతుల నిమజ్జనం రేపటితో ముగుస్తుందన్నారు. అంతేగాక ముషీరాబాద్ చౌరస్తా నుంచి గోల్కొండ, రాంనగర్, ఆర్టీసీ క్రాస్‌రోడ్డు మీదుగా చిక్కడపల్లి, నారాయణగూడ మీదుగా వినాయకసాగర్‌కు గణేశ్ విగ్రహాలు తరలి వెళ్తాయని అన్నారు.

భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు..

- నిమజ్జనోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు చేపట్టామన్నారు. మూవింగ్ భారీ కేడ్‌లు, 108 వాహనాలు,ముషీరాబాద్‌లో 2క్రేన్‌లు,చిక్కడపల్లి పీఎస్ పరిధిలో 4క్రేన్ ఏర్పాటు చేశామన్నారు.పోలీసులు జారీ చేసిన సూచనల విధిగా పాటిస్తూ నిమజ్జనోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. సంఘవిద్రోహ కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.నిర్దేశించిన పికెట్స్, ఫుట్ పెట్రోలింగ్ సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. చిక్కడపల్లి సీఐ ఏరుకొండ సీతయ్య,ఎస్సైలు నాగరాజు, అభిలాష్,నర్సింహా, మౌనిక, జిల్లాల నుంచి వచ్చిన ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న చిక్కడపల్లి ఏసీపీ ఎల్ రమేష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ సీతయ్య, హాజరైన సిబ్బంది

మహ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయం



భారత్‌నగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: మహ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయమని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సోమవారం మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకొని బీఆర్‌ఎస్ నేతలు సయ్యద్ అహ్మద్ భక్తియార్, ఎండీ మోహిన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భరత్‌నగర్ రేడియంట్ హై స్కూల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పండుగలను ఐక్యంగా జరుపుకుంటే సమాజంలో మత సామరస్యాం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్‌కుమార్, దీన్‌దయాల్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీధరాచారి, ముచ్చకుర్తి ప్రభాకర్, ఖాదర్, జావిద్ ఖాన్, శివముదిరాజ్, ఎయిర్‌టెల్ రాజు, సదా తదితరులు పాల్గొన్నారు.

లాల్ నీల్ ఐక్యతవాది బొజ్జా తారకం



సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బొజ్జా తారకం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గద్దం ఝాన్సీ, స్కైలాబాబు, జన్ను సాంబయ్య

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: లాల్‌నీల్ ఐక్యతవాది బొజ్జా తారకం అని ఆయన చేసిన పోరాటాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు అన్నారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు జెన్ను సాంబయ్య అధ్వర్యంలో బొజ్జా తారకం 8వ వర్ధంతి సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తారకం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దళిత స్త్రీ విముక్తి జాతీయ కన్వీనర్ గద్దం ఝాన్సీ, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ... కారంచెడు, చుండూరు, లక్ష్మింపేట వరకు దళితుల దాష్టికాలను ఖండిస్తు ప్రత్యేక్ష ఉద్యమాలను నిర్మించిన గొప్ప నాయకుడని కొనియాడారు. కుల వర్గ ఉద్యమాలు జమిలిగా నడపాలని లాల్‌నీల్ శక్తులు ఐక్యతకు వారధులుగా నిలిచి సామాజిక ఉద్యమాలను కొనసాగించాలని కోరుకున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఒక వైపు హై కోర్టు న్యాయవాదిగా పని చేస్తూ మరోవైపు ప్రజా ఉద్యమాలను నిర్మించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాడారం వినయ్‌కుమార్, అంకేశ్వరపు రమేష్, లంకా భిక్షపతి, రమేష్‌చంద్ర, పీసరి రజిత, షాహిదాబేగం తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న గుర్తుతెలియని వ్యక్తి మృతి



కాచిగూడ: రైలు ఢీకొని గాయపడిన గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎ.సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల 10వ తేదీన ఉప్పుగూడ–ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ల మధ్య గుర్తుతెలియని వ్యక్తి (50) పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో..



కాచిగూడ: రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ వీఎల్ చారి తెలిపిన వివరాల ప్రకారం... కాచిగూడ–మలక్‌పేట రైల్వేస్టేషన్ల మధ్య గుర్తుతెలియని వ్యక్తి (45) పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పూజలు.. అన్నదానాలు.. నిమజ్జన ఊరేగింపులు

గణేశ్ చవితి వేడుకలు ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ పరిధిలో పదిరోజులుగా భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ప్రజలు గల్లీ గల్లీలో గణనాథులను ప్రతిష్ఠించి భక్తితో కొలిచారు. సోమవారం వినాయక నిమజ్జన ఊరేగింపు.. మరోవైపు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు కొనసాగాయి. దీంతో మండప పరిసరాలలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. నేడు (మంగళవారం) 11వ రోజు కావడంతో సోమవారం రాత్రి మండపాల నిర్వాహకులు నిమజ్జన ఊరేగింపు ఏర్పాట్లను చేసుకుంటూ కనిపించారు. లారీలు, టస్కర్‌లను పూలతో అలంకరిస్తూ కనిపించారు.

– అంబర్‌పేట, ముషీరాబాద్ జోన్ బృందం



సకల సుగంధ ద్రవ్య అలంకరణలో శ్రీలక్ష్మీగణపతి



పటేల్‌నగర్ చౌరస్తాలో జరిగిన పూజలో ఎమ్మెల్యే వెంకటేష్, కార్పొరేటర్ విజయకుమార్



గోల్నాకలో జరిగిన వినాయక పూజలో కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్



దోమలగూడలో వినాయక పూజలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్, కార్పొరేటర్ రచనశ్రీ



న్యూనల్లకుంట బ్రాహ్మణ హాస్టల్ సమీపంలోని మండపం వద్ద గణపతి హోమం



టీఆర్టీ కాలనీలో జరిగిన గణపతి పూజలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



బాగ్‌అంబర్‌పేటలో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



పటేల్‌నగర్‌లో అన్నదానంలో పాల్గొన్న భక్తులు



అడ్వకేట్స్ కాలనీలో అన్నదానంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ టి. రవీందర్, శివరాజ్ తదితరులు



ఫీవర్ చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ అమృత



బాగ్‌లింగంపల్లిలోని ఎంఐజీలో అన్నదానం చేస్తున్న రత్నాకర్‌రెడ్డి



వివేక్‌నగర్‌లో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్



జై గణేష్ మండపంలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి పూజలు



ఎల్ఐజీలో గణేశ్ మండపంలో మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి



దోమలగూడలో వేలం పాటలో వినాయక లడ్డూను దక్కించుకున్న బీఆర్ఎస్‌వీ నేత నితీష్‌కుమార్



ఎంపీ అనిల్‌కుమార్‌ను సన్మానిస్తున్న అశోక్‌నగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గద్దం రాజేష్



దోమలగూడలోని యంగ్ మెన్స్ యూత్ అసోసియేషన్ గణేశ్ మండపంలో భక్తులు



గాంధీనగర్‌లో అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ పావని, సూరజ్



వివేక్‌నగర్ మహారాజ యూత్ అసోసియేషన్ మండపంలో ఎమ్మెల్యే పూజలు



మహాత్మాయూత్ అసోసియేషన్ భారీ గణపతి వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర నేత ఎంఎన్ శ్రీనివాస్‌రావు



గాంధీనగర్‌లో బడా గణేశ్ లడ్డూ వేలం పాటను ప్రారంభించిన కార్పొరేటర్ పావని

